manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా
Telugu News
Channel

సంపుటి : 01 | సంచిక : 185 | శనివారం | 21.12.2024



# భక్తులకు ఇబ్బంది కలుగొద్దు

## 25 నాటికి ఏర్పాట్లు పూర్తి కావాలి

## కొమురవెల్లి సందర్శించిన సిద్దిపేట కలెక్టర్, కమిషనర్

**కొమురవెల్లి, మన చౌరాస్తా :**

కొమురవెల్లికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగవద్దని, అన్ని ఏర్పాట్లు చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ అధికారులకు సూచించారు. ఈ నెల 29న శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, జనవరి 9 నుంచి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ జిల్లా అధికారులతో కలిసి కొమురవెల్లిని సందర్శించారు. బస్టాండ్, ఎల్లమ్మ టెంపుల్, నూతనంగా నిర్మిస్తున్న 50 గదుల సత్రాన్ని నూతనంగా నిర్మిస్తున్న క్యూ కాంప్లెక్స్ భవనాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. చేర్యాల, హైదరాబాద్, కరీంనగర్ సిద్దిపేట, బస్సులు ఆటోలు వెళ్లే రూట్ లను చెక్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ స్వామివారి కళ్యాణం జరిగే తోటబావి వద్ద వీఐపీ దర్శనం సాధారణ దర్శనం గురించి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, బారికెట్లు పటిష్టంగా ఏర్పాటు చేయాలని కళ్యాణం జరిగే ప్రదేశంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ వారు లైటింగ్ గురించి అన్ని ఏర్పాట్లు చూసుకోవాలని లైటింగ్ విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవద్దన్నారు. ఫైర్ సేఫ్టీ గురించి షాప్ యజమానులకు అవగాహన కల్పించాలన్నారు. భక్తులకు 24 గంటలు మంచినీటి సౌకర్యం కల్పించాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులకు సూచించారు. టెంపుల్ కు ఇరువైపులా స్టాప్ గేట్స్ ఏర్పాటు చేయాలని టెంపుల్ ఈఓకు సూచించారు. వచ్చే భక్తులకు మెడికల్ ఎమర్జెన్సీ గురించి తాత్కాలికంగా స్టాల్స్ ఏర్పాటు చేసి మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మాట్లాడుతూ ఈనెల 29న కొమురవెల్లి మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవానికి, జనవరి 9 నుంచి జరిగే బ్రహ్మోత్సవాలకు ఏక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, డీఆర్ఓ నాగరాజమ్మ, ఆలయ ఇఓ బాలాజీ, ఆలయ ప్రధానార్చకులు మల్లికార్జున్, విద్యుత్ శాఖ ఎస్ఈ చంద్రమోహన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పల్వన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి, ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసమూర్తి, హుస్నాబాద్ ఏసీపీ సతీష్, చేర్యాల సిఐ శ్రీను, కొమురవెల్లి ఎస్ఐ రాజు, డీపీఆర్ఓ రవికుమార్, పీఆర్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి ఆర్ అండ్ బీ డీఈ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## జనగామలో ముమ్మర తనిఖీలు

జనగామ జిల్లా కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి ఏసీపీ పార్థసారథి, సీఐ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసుల తనిఖీలు ముమ్మర తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని చౌరాస్తాలో ద్విచక్ర వాహనాలు, కార్లలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలకు స్టేషన్‌కు తరలించారు.

*- మన చౌరాస్తా, జనగామ*



## ఇందిరమ్మ ఇళ్ల సర్వే స్పీడప్ చేయాలి

4

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా



## కలెక్టరేట్ ఎదుట అర్ధనగ్న ప్రదర్శన

3

- కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోళన



## విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

3

- టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్

General News



# యోగా ద్వారా దీర్ఘకాలిక రోగాలు దూరం

**చిట్యాల, మన చౌరాస్తా :** యోగాతో దీర్ఘకాలిక రోగాల నుంచి దూరం కావచ్చని సీనియర్ యోగా ట్రైనర్ భజరంగ్ ప్రసాద్ అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో ప్రపంచ మెడిటేషన్ దినోత్సవం సందర్భంగా చిట్యాల ఆయుష్ హోమియో ఆసుపత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు యోగ పై ప్రత్యేక శిక్షణ ఇచ్చి ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులచే ధ్యానం చేయించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు నిత్యం యోగా చేయడం ద్వారా ఆరోగ్యం, ఆనందంగా ఉండవచ్చని, చదువు పట్ల ధ్యాస నిలిపేందుకు ధ్యానాన్ని సాధన చేయాలని సూచించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులు భజరంగ్ ప్రసాద్, వైష్ణవిలు ప్రదర్శించిన క్లిష్టమైన యోగ ఆసనాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.

# వీఎస్ఆర్ నగర్ స్కూల్కు ఎల్ఈడీ టీవీని బహూకరణ

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** వీఎస్ఆర్ నగర్ ప్రభుత్వ పాఠశాలకు ప్రముఖ వ్యాపార వేత్త దాస నర్సయ్య ఎల్ఈడి టీవీ బహూకరించారు. శుక్రవారం నర్సయ్య కుమారుడు దాస అరుణ్ తేజ జన్మదిన సందర్భంగా పాఠశాల కు అవసరమైన 40 ఇంచుల కలర్ స్మార్ట్ ఫోన్ ఎల్ఈడీ టీవీని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి. చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాల బలోపేతానికి ఇలాంటి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా నర్సయ్యకు అభినందనలు తెలుపుతూ అరుణ్ తేజ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. టీవీ బహూకరించిన దాస నర్సయ్యకు పాఠశాల పక్షాన ప్రధానోపాధ్యాయులు దాస్యం వెంకట కృష్ణ ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో బచ్చన్నపేట వ్యాపారవేత్త పసునల రమేష్, అమ్మఆదర్శ పాఠశాల చైర్మన్ దీపారాణి , కట్కూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి ,



అంగన్వాడీ టీచర్ హజీరా, పాఠశాల ఉపాధ్యాయులు పి.రాజేందర్ కుమార్, టీవీ దాత దాస నర్సయ్య, దాస అరుణ్ తేజ్ , వీఎస్ఆర్ నగర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ నాయకులను ముందస్తు అరెస్టు

**చేర్యాల, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్ మెంట్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ చలో అసెంబ్లీ పిలుపులో భాగంగా హైదరాబాద్ కు బయలుదేరుతున్న ఏఎస్ఎఫ్ చేర్యాల మండల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామగల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను మేము అధికారంలోకి వస్తే ఇస్తామని ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, విద్యార్థులకు ఎలక్ట్రికల్ స్కూటీ లను లాప్టాప్ లను అందిస్తామని హామీ ఇచ్చి మర్చిపోయారని, ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ పాఠశాలను, విశ్వవిద్యాలయంలో అనేక సమస్యలు పెండింగ్లో ఉన్నాయని విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించారని, నూతన జాతీయ విద్యా విధానాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తుంటే రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. తదితర సమస్యల మీద ఏఎస్ఎఫ్ ప్రజాస్వామ్య బద్ధంగా ఉద్యమాలు చేస్తుంటే ఇలా




అక్రమ అరెస్టులు చేయడం ప్రభుత్వానికి విద్యార్థుల మీద ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించే వరకు ఏఎస్ఎఫ్ గా ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అరెస్ట్ అయిన వారిలో ఏఐ ఎస్ ఎఫ్ మండల కార్యదర్శి ఎస్ కే యాసీన్, మండల ఉపాధ్యక్షులు ఎద్దు కార్తీక్, మండల నాయకులు గిరిక అభినయ్ తదితరులు ఉన్నారు.



# మృతురాలి కుటుంబానికి మార్కెక్ చైర్మన్ పరామర్శ

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ మండలం శామీర్ పేటలో ఆరే నర్సమ్మ(80) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ ఆమె కటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి తాండ్ర రాములు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బాల్నే సుధాకర్, కడకంచి వీరమల్లు, చాట్ల రవీందర్, కన్నెబోయిన కొమురెల్లి, పత్తి నరేందర్, మెరుగు గణేష్, ఆవుల రమణ, తాండ్ర నరసింగరావు, తాండ్ర ప్రవీణ్, మైనార్టీ అధ్యక్షులు ఎస్.కె మౌలానా, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాండ్ర నర్సింగరావు, యూత్ కాంగ్రెస్ నాయకులు తోగరు పృథ్వీరాజ్, జిల్లెల కనకరాజు, పత్తి ప్రకాష్, మేడుదుల రాజు, శ్రీను, రమేష్ తదితరులు ఉన్నారు.

# అమిత్ షా రాజీనామా చేయాలి



**బచ్చనపేట, మన చౌరాస్తా :** సాక్షాత్తు పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదని వెంటనే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని జాతీయ మాలల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ , కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు అఖిల్ మాల అన్నారు. అట్టడుగు వర్గాల ప్రజలను కొన్ని వేల సంవత్సరాలుగా అణిచివేసి ఎలాంటి అభివృద్ధికి నోచుకోకుండా బానిసత్వంలోకి నెట్టేసిన చరిత్ర మీదని భారత రాజ్యాంగం అనే ఒక పవిత్ర గ్రంథం ద్వారా ఈ దేశం యొక్క తలరాతనే మార్చిన ఘనుడు బాబా సాహెబ్ అంబేద్కర్ అని అఖిల్ మాల కొనియాడారు. వెంటనే అమిత్ షా చేసిన వ్యాఖ్యలని వెనక్కి తీసుకొని దేశ ప్రజలందరికీ క్షమాపణ చెప్పలని భారత రాజ్యాంగం ద్వారా తను అనుభవిస్తున్న కేంద్ర హోం శాఖ మంత్రిపదవికి రాజీనామా చేయాలనీ డిమాండ్ చేశారు. వంద శాతం భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయగల అట్టడుగు వర్గాల నాయకత్వమే ఈ దేశానికి అవసరమని ప్రపంచంలోకెల్లా గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించిన బాబా సాహెబ్ అంబేద్కర్ ని అవమానించడం అంటే ఈ దేశ అట్టడుగు వర్గాలను అవమానించినట్లే అని ఆయన మండిపడ్డారు. దేశ ప్రజలకు క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు అన్నారు.

# దుప్పట్లు పంపిణీ




**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండల కేంద్రంలోని కీర్తి మెస్ లో పనిచేస్తున్న 20 మంది కార్మికులకు సంఘ సేవకులు అందె విజయ్ కుమార్, అమల క్రిసోలైట్ దంపతులు, సిస్టర్ జ్యోత్స్న దుప్పట్లను పంపిణీ చేశారు. క్రిస్మస్ పేదల జీవితాల్లో వెలుగులు నింపాలని వారు అన్నారు. పేదలకు సాయం చేయడంలో చాలా సంతోషంగా ఉందన్నారు.




# కొనసాగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల ఆందోలన

**జనగామ , మన చౌరాస్తా :** సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె దీక్షలు 11వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం సమగ్ర శిక్ష ఉద్యోగులు అర్ధనగ్న ప్రదర్శన చేస్తూ నినాదాలు చేస్తూ వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ నిరసన వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు తాడూరు రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెకు సంఘీభావం తెలియజేస్తూ రిటైర్డ్ జిల్లా విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక అభ్యర్థి ఏలే చంద్ర మోహన్, రిటైర్డ్ ప్రొఫెసర్ , రాష్ట్ర బీసీ ఉద్యోగుల పెన్షనర్ల ప్రెసిడెంట్, డాక్టర్ చందా మల్లయ్య సంఘీభావం ప్రకటిస్తూ సమగ్ర శిక్ష ఉద్యోగుల పక్షాన సూచనలు సలహాలు చేస్తూ ప్రభుత్వాన్ని వీరి యొక్క న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని గత సంవత్సరం పీసీసీ హోదాలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ప్రకారం సమగ్ర శిక్ష ఉద్యోగులందరినీ విద్య శాఖలో విలీనం చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న సమ్మె న్యాయమైనదేనని, వారి డిమాండ్లను పరిష్కరించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. వెట్టి చాకిరి నుండి సమగ్ర శిక్ష ఉద్యోగులను విముక్తి కల్పించాలని, వారిని రెగ్యులరైజ్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి సమగ్ర శిక్ష ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలన్నారు. రాజకీయాలకు అతీతంగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న నిరసనగలం సమాజాన్ని మేల్కొల్పుతోందన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును తెలంగాణ ప్రభుత్వం ఆచరణలో పెట్టాలన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

**బచ్చనపేట, మన చౌరాస్తా :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులు ఉద్యోగుల కు బకాయి పడ్డ నాలుగు విడతల కరువుభత్యం వెంటనే చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రంజిత్ కుమార్ డిమాండ్ చేశారు. సభ్యత్వ నమోదు లో భాగంగా బచ్చన్నపేట మోడల్ స్కూల్ లో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అనేక గ్యారెంటీలను హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ఏడాది సంబురాలు జరుపుతున్నారని, అయితే విద్యారంగ సమస్యలు అనేకం ఇంకా పెండింగులోనే ఉన్నాయన్నారు. ఉన్న బడులను బాగు చేయవలసిన అవసరాన్ని పక్కన పెట్టి ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ పేరుతో మరో కొత్త బడులకు శ్రీకారం చుట్టారని విమర్శించారు. నాలుగు విడతల కరువు భత్యం ప్రకటించి తక్షణమే వేతన సవరణ కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరారు. మోడల్ స్కూల్ లో నూతన నియామకాలు చేయాలని ,హెల్త్ కార్డ్స్ మంజూరి చేయాలని ,010 ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో జిల్లాఅధ్యక్షులు



చంద్రశేఖర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మదూరి వెంకటేష్, జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, సీనియర్ నాయకులు సుధాకర్‌తో పాటు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అమిత్ షా దిష్టిబొమ్మ దహనం

**చేర్యాల, మన చౌరాస్తా :** పార్లమెంటులో రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమాన పరుస్తూ మాట్లాడిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని కోరుతూ జాతీయ మాల మహానాడు అధ్వర్యంలో శుక్రవారం చేర్యాల అంబేద్కర్ విగ్రహం ముందు ఆయన దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి కమలాపురం కిష్టయ్య, చేర్యాల పట్టిన అధ్యక్షులు పుట్ట రాజు, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి చంద శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఐమాస్ట్ లైట్స్ కోసం ఎంపీ నిధులు

**మద్దూర్, మన చౌరాస్తా :** భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీ నిధుల నుంచి సిద్దిపేట జిల్లాలోని నాలుగు మండలాలకు రూ.23 లక్షలను ఐమాస్ట్ లైట్ల కోసం కేటాయించారు. ఈ నిధులను విడుదల చేసిన కిరణ్ కుమార్ రెడ్డికి, నిధుల విడుదలకు సహకరించిన జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, చేర్యాల మార్కెట్ వైస్ చైర్మన్ కామెడీ జీవన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల వెంటే ఉంటుందని అన్నారు. సిద్దిపేట జిల్లా నాయకులు జక్కిరెడ్డి సుదర్శన్ రెడ్డి, మద్దూరు మండల అధ్యక్ష కార్యదర్శులు మేక మల్లేశం, ఉట్ల శ్రీధర్ రెడ్డి, దూల్మిట్ట మండల అధ్యక్ష కార్యదర్శులు కోల సాయిలు, గద్దలమహేందర్, మద్దూరు మండలం మహిళా అధ్యక్షురాలు గుండెగోని లత దూల్మిట్ట మండల మహిళా అధ్యక్షురాలు చల్ల కృతజ్ఞతలు తెలిపిన వారిలో ఉన్నారు.



# రాష్ట్ర పద్మశాలీ సంఘం నేతకు సన్మానం

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ సొసైటీ జెయింట్ సెక్రెటరీ ఎన్నికైన గుర్రపు బాలరాజును బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు అవధూత శ్రీనివాస్, దేవరకొండ రమేష్ , దిడిగా రమేష్ , జంగడి సిద్దులు, పెనిమిల్లి వెంకన్న, బేతి కృష్ణమూర్తి , సూత్రమైన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కొమురయ్యకు ఘన సన్మానం

**వరంగల్, మన చౌరాస్తా :** వరంగల్ నగరంలోని ఉర్సు లో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జరిగిన సోషల్ కాంప్లెక్స్ మీటింగ్ సమావేశంలో ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు కొమురయ్యను ఘనంగా సన్మానించారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ పూసారం అధ్యక్షతన ఆ పాఠశాల ఉపాధ్యాయులు ఆకుతోట శ్రీనివాస్, కె. శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమూర్తి, సతీష్, పలువురు ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతకుముందు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఉర్సు సోషల్ కాంప్లెక్స్ మీటింగ్ కు హాజరైన వరంగల్, ఖిలా వరంగల్ మండలాలకు సంబంధించిన సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు నూతనంగా కాంప్లెక్స్ సోషల్ ఫోరం కమిటీని అనుకున్నారు. కమిటీ అకాడమిక్ అడ్వైజర్ గా సీనియర్ ఉపాధ్యాయులైన ఆదేపు రవీందర్, గౌరవ అధ్యక్షులుగా ఎం. భూపాల్ రెడ్డి, అధ్యక్షులుగా పెరుమాండ్ల సాంబమూర్తి, ప్రధాన కార్యదర్శిగా ఎం బిక్షపతి, కోశాధికారిగా రంగాచారి, ఆర్గనైజర్ గా సిహెచ్. సంపత్, ఉపాధ్యక్షులుగా చంద్రకళ, సెక్రటరీగా కె.శ్రీనివాస్ రెడ్డి, సభ్యులుగా హేమంత్, రాజమౌళి, ప్రగతి కుమార్, కళావతి, వెంకట్ రెడ్డి లు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

General News



# సర్వేను స్పీడప్ చేయాలి

## కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సర్వేయర్ లను ఆదేశించారు. శుక్రవారం జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తోన్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే తీరును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఒక్కో దరఖాస్తుదారుడి వివరాలను నమోదు చేసేందుకు ఎంత సమయం పడుతోంది? రోజుకు సగటున ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు ఇప్పటివరకు ఎంతమంది వివరాలను సేకరించారు? ఆన్లైన్ లో ఎన్ని కుటుంబాల వివరాలను నమోదు చేశారని? సర్వేయర్ లను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా అనుసరించాలని, సర్వే పూర్తయ్యాక ప్రతి ఇంటి నంబర్ లను రాసుకోవాలని, తద్వారా సర్వేయర్ లు తికమక పడకుండా ఆయా ఇళ్లలో సర్వే పూర్తయినట్లు తెలుస్తుందన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వపరంగా లబ్ధి చేకూర్చేందుకు దరఖాస్తు చేసుకున్న వారి సమగ్ర వివరాలను సేకరించి, తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా ఆన్లైన్ నమోదులో అవసరమైన అన్ని జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం అదే మండలంలోని ఖిలాషాపూర్ గ్రామ పంచాయతీలో కొనసాగుతోన్న ఈ సర్వే సరళిని పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి, ఎంత మంది ఇంట్లో ఉంటారు? ఇది సొంత ఇల్లేనా? ఇక్కడే కొత్త ఇల్లు కట్టుకుంటారా? లేదంటే వేరే ఎక్కడైనా ఏమైనా నివేశన స్థలం ఉందా? ఎన్ని గజాలు ఉంది? అని తదితర అంశాలపై క్లుప్తంగా వివరాలను సేకరించి, సర్వేయర్ లతో యాప్ లో నమోదు చేయించారు. దరఖాస్తుదారుల ఇంటి చిత్రాలను స్పష్టంగా తీసి, అప్లోడ్ చేయాలని, స్థలం, ఇంటికి సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వివరాల నమోదులోఎటువంటి నిర్లక్ష్యం తగదని, ఈ సర్వే ప్రక్రియలో వేగం పెంచి, త్వరగా పూర్తిచేయాలని సూచించారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ హసీమ్, ఎంపిడిఓ శ్రీనివాస్, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది ఉన్నారు.




www.manachourasta.com

మన చౌరాస్తా

The Complete News way




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812




## కాంగ్రెస్ డైవర్షన్

# పొలిటిక్స్ చేస్తోంది

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పొలిటిక్స్ చేస్తుందని జనగామ జిల్లా మాజీ రైతు బంధు సమితి అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ నిన్న ఇవాళ జరగనున్న పరిణామాలం మీద ముఖ్యంగా కేటీఆర్ మీద ఎలాగైనా తప్పుడు కేసులు బనాయించి లోపట వేయాలని ఈఫార్ములా రేస్ ని ముందుకి తీసుకువచ్చి కేటీఆర్ ను ఒక్క రోజైనా జైల్లో ఉంచి రేవంత్ రెడ్డి తృప్తి పడే విధంగా కనబడుతుందన్నారు. ఆరు గ్యారంటీలు అమలు చేయడం లేదని ప్రజలు ఎక్కడ తిరగబడతారనే ఉద్దేశంతో దీన్ని ముందుకు తీసుకొచ్చి టైం పాస్ చేసే కార్యక్రమం అన్నారు. ఎవరు కూడా ప్రభుత్వం దిక్కు చూడకుండా కేటీఆర్ మీద కేసు అయిందని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీనిని ప్రజలందరూ గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. కార్యక్రమంలో పీఎస్ఏఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, అజీమ్ , వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి , గంధ మల్ల నరేందర్, సిద్ధిరాములు, అనిల్ రెడ్డి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు వాలీబాల్ ఎంపికలు

**హనుమకొండ , మన చౌరాస్తా :** సీఎం కప్ 2024 కు సంబంధించిన ఉమ్మడి వరంగల్ జిల్లా వాలీబాల్ సెలక్షన్స్ 22న ఆదివారం జేఎన్ఎస్ స్టేడియం హనుమకొండ లో నిర్వహిస్తున్నట్లు హనుమకొండ డీవైఎస్వో జి. అశోక్ కుమార్ తెలిపారు. ఉదయము 8 గంటలకు సంబంధిత పత్రాలతో అనగా జనన ధ్రువీకరణ పత్రము( బోనాఫైడ్ ఒరిజినల్ ) , ఆధార్ కార్డు కచ్చితంగా ఒరిజినల్ తీసుకొని రావాలని సూచించారు. సంప్రదించవలసిన కాంటాక్ట్ నంబర్లు ఎన్ శ్రీధర్ 9848876765, యం.యాదిరెడ్డి 9010793829 , జె. బాబు 9440946571, బి.జీవన్ 9440529916 ఉన్నారన్నారు.

# సర్వేను పూర్తి చేయాలి

- జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ సత్య శారద దేవి

**హనుమకొండ, మన చౌరాస్తా :** ఈ నెలాఖరు లోగా ఇందిరమ్మ ఇండ్ల మొబైల్ యాప్ సర్వేను పూర్తి చేయాలని ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం వరంగల్ మున్సిపల్ పరిధి లోని క్రిస్టియన్ కాలనీ, (లేబర్ కాలనీ) హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం, అక్కంపేట గ్రామాలలో సర్వేను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భూమి ఉండి గృహ నిర్మాణం కోసం సమగ్ర సర్వే ద్వారా దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియలో భాగంగా సర్వే నిర్వహిస్తున్న ప్రత్యేక బృందాల పనితీరును, లబ్ధిదారుల వివరాలను పొందుపరచు తీరును సిబ్బందిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులు గృహ నిర్మాణానికి అవసరమైన స్థలంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డును పరిశీలించాలని కలెక్టర్ సిబ్బందికి సూచించారు. రేషన్ కార్డు లో తప్పనిసరిగా లబ్ధిదారుల పేరును ఉండేలా చూడాలని తెలిపారు. అదేవిధంగా సర్వేలో పూర్తిగా సేకరించిన లబ్ధిదారుల వివరాలను యాప్ ద్వారా నమోదు చేయాలన్నారు.

# Varsha

## Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు.. నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును.. వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**

**9676 400 812**

